జనశక్తి

epaper.telugujanashakthi.org
05 Jan 2025 - Page 7

# రాచకొండ సీపీ ఆకస్మిక తనిఖీ





**మేడ్చల్ జిల్లా కుషాయిగూడ తెలుగు జనశక్తి జనవరి 4 :** రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ శనివారం రోజు కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా, స్టేషన్‌లోని పలు విభాగాలను సమీక్షించి, కేసుల దర్యాప్తు పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. కమిషనర్ పోలీసుల పనితీరును పర్యవేక్షిస్తూ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బంది సౌకర్యాలపై సమీక్ష నిర్వహించిన ఆయన, స్టేషన్ పరిధిలోని ప్రజలతో సత్సంబంధాలు మెరుగుపరచడంపై ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ వ్యవస్థలో పారదర్శకత మరియు బాధ్యతారాధిత పైన దృష్టి పెట్టడమే ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశమని సీపీ సుధీర్ బాబు పేర్కొన్నారు. ఇటువంటి ఆకస్మిక తనిఖీలు పోలీసు శాఖపై ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచుతాయని ఆయన అభిప్రాయపడ్డారు. పోలీసులు ప్రజల సమస్యలను గమనించి, సమయానుసారం పరిష్కరించడం ద్వారా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలని సూచించారు. సమర్థవంతమైన సేవలే పోలీసు శాఖ విజయానికి మేల్కొలుపు అని వ్యాఖ్యానించారు.

ఈ తనిఖీ సందర్భంగా రాచకొండ కమిషనర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ తో పాటు ఇతర పోలీసు అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాచకొండ పరిధిలో ఇటువంటి తనిఖీలు పోలీసుల పనితీరును మెరుగుపరచడానికి చాలా కీలకమని కమిషనర్ అన్నారు.

# కుషాయిగూడ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు




సుదినం రిపోర్టర్ కాప్రా :రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లో పలు విభాగాలను సమీక్షించిన ఆయన, కేసుల దర్యాప్తు పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.పోలీసుల పనితీరును పర్యవేక్షించిన సీపీ, ప్రజలకు మెరుగైన సేవలు అందించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బందికి లభిస్తున్న సౌకర్యాలపై కూడా సమీక్షించారు.పోలీస్ వ్యవస్థలో పారదర్శకత, బాధ్యతారాధితను పెంపొందించడానికి ఇటువంటి ఆకస్మిక తనిఖీలు చాలా కీలకమని సీపీ సుధీర్ బాబు ఐపిఎస్ ఈ సందర్భంగా తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడం పోలీసు శాఖ యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన అభిప్రాయపడ్డారు.




# కుషాయిగూడ పీఎస్ తనిఖీ

**దిశ, కాప్రా:** కుషాయిగూడ పోలీస్ స్టేషన్‌ను రాచకొండ సీపీ సుధీర్ బాబు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లో పలు విభాగాలను సమీక్షించి, కేసుల దర్యాప్తు పురోగతిపై వివరాలు తెలుసుకున్నారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, రికార్డుల నిర్వహణ, సిబ్బందికి లభిస్తున్న సౌకర్యాలపై సమీక్షించారు.

Sun, 05 January 2025
https://epaper.dishadaily.com/c/76560389